అభిప్రాయవేదిక :

ఆధ్యాత్మికశక్తిఅనగా?

తత్త్వవేత్తలలో ఆస్తికులు, నాస్తికులూ కలరు. ఆస్తిక తత్త్వవేత్తలలో గట్టిగా చెప్పదగిన వారిద్దరుమాత్రమే. ఆ యిద్దరిలో ప్రథములు ఈ వ్యాసకర్తలూ, వారి అనుయాయులైన శంకరాదులును. ద్వితీయులు యోగశాస్త్రకర్తలైన పతంజలి మొదలైనవారు. ఈ ఉభయులూ దేవాతిరిక్తమైన "ఆత్మ" అనే ఒక పదార్థాన్ని అంగీకరించినారు. ఎంతో విస్తృతమైన వీరి శాస్త్రమంతా ఈ "ఆత్మ"పైనే ఆధారపడి వున్నది. ఆత్మను మినహాయించితే యీ శాస్త్రమే లేదు. పరమాత్మ సందర్శనము, మోక్షము, కర్మ, జన్మాంతరము ఇత్యాదులన్నీ ఆత్మికలనసే కలుగుతాయి. అయితే ఆత్మ నంగీకరించుటలో ఏకీభవించిన వీరు ఆత్మ పదార్థ నిర్వచనలలోను, ఆత్మ - పరమాత్మ సంబంధ వివరణలలోను ఏకీభవించుకపోవుటేగాక తలకొకదారి పట్టారు. "అహం బ్రహ్మాస్మి", "తత్త్వమసి" ఇత్యాది మహావాక్యాలకే వేరు వేరు భాష్యాలు వ్రాసికొన్నారు.

నాస్తికతత్త్వవేత్తలలో చార్వాకులు ముఖ్యులు. వీరు "ఆత్మ" నంగీకరించక దేహానంతరం మిగిలే దేమీ లేదన్నారు. సాంఖ్యులు, అర్హతులు మున్నగు తత్త్వవేత్తలు కూడ వీరికి దగ్గరగా వచ్చారు.

ఆత్మవాదుల వాదానికి ముఖ్యాధారము విశ్వాసము. అనగా వేదాది శబ్ద ప్రమాణము (ఆప్తవాక్యము). తరువాతనే ప్రత్యక్ష, అనుమాన ప్రమాణాలు. అనాత్మ వాదులకు ముఖ్యాధారము ప్రత్యక్షము. తరువాత అనుమానము. శబ్ద ప్రమాణము అంగీకరించబడలేదు. హేతువాదానికి నిలిచి శాస్త్ర ప్రయోగ సిద్ధమైన దానినే వీరంగీకరిస్తారు. అందు చేత విశ్వాస ప్రధానమైన ఆత్మవాదుల "ఆత్మ" అనాత్మవాదుల ముందు నిలువలేకపోయింది. ఆత్మవాదులంగీకరించిన అంతఃకరణ చతుష్టయము (మనస్సు, బుద్ధి, చిత్తము; అహంకారము)లో ప్రధానమైన మనస్సును మాత్రమే అంగీకరించి దానిని దేహాంతర్గతమైన ఇంద్రియముగా నిర్ణయించినారు. "పంచీకరణ" విచారణలో ఈ విషయాలు బాగా చర్చించబడినాయి. "పంచీకరణ"మనగా, శరీరధర్మశాస్త్రుని స్థూలంగా చెప్పవచ్చు. యోగము' తపస్సు, అనుమానము (ఊహ) అను సాధనములతో తత్త్వవేత్తలు తమ పరిశోధన సాగించినారు. ఆస్తిక నాస్తికు లుభయులూ ఒకరినిమించి మరొకరు సత్యాన్వేషణ దృష్టితో అహోరాత్రము నిద్రారామ కృషి చేసి తమ అనుభవాలను నిష్కర్షమముగా నిర్భయముగా లోకానికి వెల్లడించారు. చార్వాకుడు గౌతమ బుద్ధుడు యోగతపములు తమ అనుభవములో నిష్ప్రయోజనములని తేల్చారు. వీరి మతములే లోకాయత మతములు. అనగా లోకముచే ఆదరింప బడినవి.

"ఆత్మానం రథినంవిద్ధి శరీరం రథమేవతు, బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ, ఇన్ద్రియాణి హయానాహుః....."

ఆత్మ రథికుడు, శరీరము రథము, బుద్ధి సారథి, మనస్సు పగ్గము, ఇంద్రియాలు గుర్రాలు అని ఆత్మవాదులు ఉపమానం చూపి "రథరుడులేని రథమేమిటి" అనే యుక్తినుపయోగించి ప్రశ్నించగా "సారథి బుద్ధిమంతుడైతే రథము గమ్యస్థానానికి సురక్షితంగా చేరుతుందికదా! మరి రథికునితో పనేమిటి? నోరులేక గుర్రప్పగిస్తాడు అని యెదురు ప్రశ్నించి అనాత్మవాదులు ఆత్మను గోడితో గిల్లివైచారు. అంతేకాదు ఆత్మవాదులు శరీరములో మనస్సుకు హృదయము స్థానము నిర్ణయించి ("మనో హృది నియుధ్యతే") ఆత్మకు స్థానం నిర్ణయించుటలో చాల తికమక పడ్డారు. ఏమనగా "సర్వాంతర్యామి, నిర్వికారము, నిరంజనమూ" అయిన ఆత్మకొక స్థానం కన్పించితే మూలసూత్రానికే భంగము. స్థానములేకుండే దేహములో ఆత్మకుసంబంధము సుతరాము అసంగతము కాగలదు. తుదకు ఆత్మకు పంచమయ కోశము స్థానమన్నారు. ఆత్మవాదుల కీ బాధలేదు ఆత్మయే లేదన్నారు కనుక.

ఇక "ఆధ్యాత్మికశక్తి" అనగా ఏమో తెలిసికోవలసి ఉన్నది. ఆత్మ (పరమాత్మ) విషయకమైనది "ఆధ్యాత్మికము" ఈసాధనలో ఆత్మ సందర్శన మనే శక్తిలభిస్తుంది. ఇది ఉత్తమ స్థితి. ఇది సాధారణులకు సుతరాము అందదు. మహాత్ములు సైతము ఎంతగానో ఖిన్న మనోరథులైనారు. ఇది సంక్షిప్తంగా వివరణ.

ఆధునిక శరీరశాస్త్రజ్ఞులూ, మనస్తత్త్వవేత్తలూ "మనస్సును మించి మరొకటి లేదని, దాని అవసరమూ కనుపించదని సిద్ధాంతీకరించి "ఆధ్యాత్మిక" శబ్దానికి "మానసికము" అని నిర్వచించినారు. "ఆత్మ" శబ్దానికి "మనస్సు" అని కూడా అర్థమున్నది గనుక వారి వాదము కాదనలేము.

శ్రీ శోభనరావు
(సాహిత్య విద్యాప్రవీణ)

ఏతావతా ఆత్మవాదుల ఆత్మ, పూహాలబద్ధమేగాని పరీక్షలో నిల్చుట లేదు. అనాత్మవాదుల వాదము ఆధునిక శాస్త్రజ్ఞుల పరిశోధన ఫలితాలను బట్టి పరీక్షలోనిల్చి అనుభవానికి సరిపోతున్నది. కాబట్టి "ఆత్మపదార్థము" లేదని గట్టిగా చెప్పవచ్చు. ఆత్మయేలేని నాడు ఆధ్యాత్మికశక్తి యెక్కడిది? పెనుమత్స యోగినికైనా ఆ శక్తి మరెక్కడనుండి వస్తుందంటారు?

అతీత చైతన్యస్థితి కలదా ?

"అతీత చైతన్యము" అనే యీ వేదాంత పరిభాషకు చాల విపులమైన అర్థమున్నది. సంగ్రహార్థమిది-అందని ఆనందరూపమైన జ్ఞానము. అనగా ఇది పరమాత్మవలె అవాఙ్మానసగోచరము. ("యతోవాచో నివర్తన్తే అప్రాప్య మనసాసహ") ఒకవంక నాక్కును మనస్సును చులకన జేస్తూ మరొకవంక మనస్సుకుగల శక్తిని ఎంతో శ్లాఘించారు. యోగశాస్త్రంలో మనస్సును గూర్చి చాల విపులంగా చెప్పబడినది. ("మనఏవ సంకల్పః", "మనఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్ష యోః") ఈ శక్తిని గూర్చి మరికొంత వివరించవలసి వున్నది.

ఆళలువదలి అప్పగింతలకు సిద్ధమైన రోగిని తన అద్భుత ప్రతిభచేత బ్రతికించి పూర్ణారోగ్యమిస్తాడొకానొక డాక్టరు. మరణ దండన విధింపబడిన అపరాధిని తుది క్షణంలో తన వాదకౌశలముచేత దండన తప్పించి ఆశ్చర్యచకితుల్ని చేస్తాడొకానొక న్యాయవాది. వంటి చగుపడని తీగపై కాలి వ్రేలిడి నానా భంగిమలలో నంతులు వేస్తూ ప్రేక్షకుల్ని భయభ్రాంతులుగా చేస్తాడొక వ్యాయామ ప్రదర్శకుడు. తెలలు బ్రద్దలైనా చిక్కు బడని లెక్కలకు క్షణంలో నే చిటికే సే తన గణితశాస్త్ర ప్రతిభచాటు తాడొక మహా మేధావి. విజ్ఞాన శాస్త్రము పుట్టిన యిన్నాళ్లకు పృథుశాస్త్రములో ఎన్నో రహస్యాలు వెల్లడించి ప్రజానికి ప్రపంచాన్ని ఉద్రాతలుగా పిలిపాడొక వైద్యుడు. తన మోహనగానముచేత శిశువునూ పశువునూ మైమరపింపజేసే గాయకుడు. అస్లేమాసాలకోలదిభూగర్భమందుండి కిలకిలలాడుతూ వెలికి వస్తాడొక నొకయోగి.

ఈ పైన జెప్పిన శక్తులందరికీ లభ్యము కావు. త్యాగయ్యవంటి గాయకుల్ని, జగదీశ చంద్రబోసు వంటి వైజ్ఞానికులను వ్రేళ్ళమీద మాత్రమే లెక్కించగలము. సాధనబలముచేత, ప్రతిభా విశేషముచేత కొందరికి మాత్రమే అట్టిశక్తులు లభ్యమౌతాయి. ఆ శక్తులు అపూర్వములు కావచ్చు అసాధారణములు కావచ్చు. అతీతములు మాత్రము కావు. మానవుడు చాలా సాధించిన శక్తిని తన వాక్కుచే, తన మనస్సుచే వెల్లడిస్తూ మన అనుభవములోకి తెస్తుండగా దానిని అవాఙ్మానసగోచరమైన అతీతశక్తిగా అంగీకరించలేము. పెనుమత్స యోగినికైనా ఏదేనొక శక్తిఉంటే అది ఒక శక్తికావచ్చుగాని అతీత చైతన్యశక్తియట్లుకాగలదు ?

మనస్సు - ఆత్మ

తత్వవేత్తలు, ఆధునిక శాస్త్రజ్ఞులు మనస్సుకు గల శక్తి నంగీకరించారు. అదిమన అనుభవానికి సరిపోతున్నదికూడ. ఇట్టి మనస్సు యొక్క సహకారముచేత దేహము సైతము కొన్ని విజయాలు సాధిస్తున్నది. అట్లే దేహ సహకారము మనస్సుకు కలదైనా అవసరము. ఈ రెంటికీ అన్యోన్య సహకారము లేనిదే ఏదీ సాధింపబడదు. అన్యోన్యమనుటచేత ఈ రెండూ విభిన్నములని భ్రమపడరాదు. అంగాంగి భావ సంబంధముచేత అభిన్నములే. అందు చే మనస్సు గాని మరొక అంగము గాని సాధించిన విజయము అంగియైన దేహానికే (దేహి)

(మిగతా 7వ పేజీలో)

గ్రంథావలోకనం

కొత్తడిటెక్టివ్ ప్రవేశం

"...ఆయ్ అట్టిమీద రంగుల బొమ్మ గుద్ది అట్టా యిసిరేస్తే పన్నెండేలు జెల్లాల్సిందే! యేంటనుకున్నావ్? మా రాజు హత్తవాని అంత మంచిది గాదన్నమాటే గాని పెద్ద సెయ్యిగదూ?" అంటాడు గవరయ్య మావఁ.

ఈ గవరయ్యమావఁ, టి. వి. శంకరమ్‌గారు వ్రాసిన 'డిటెక్టివ్ కేయాస్' లో పాత్రధారి. ఈ రోజుల్లో బజార్లనిండా కన్పించే డిటెక్టివ్ సాహిత్యంలో చాలా భాగం గవరయ్య మావఁ మాటలువిని భుజాలు తడుముకుంటే, అందుకా మావఁది తప్పుపట్టి ప్రయోజనంలేదు.

ఎందుకనంటే యీ కుప్పలు తెప్పలుగా వెలువడే సాహిత్యం 'దిక్కుమాలిన ఇంగ్లీషు పుస్తకాలకి తర్జుమా'. ఎక్కువభాగం 'చేతివాటేసేశి, ఇవ్వాళ రాత్రి కూర్చుని తెల్లవారేటప్పటికి తెలుగులోకి దించేశిన' కథలు.

డిటెక్టివ్ కేయాస్

రచన:

టి. వి. శంకరమ్.

ప్రచురణ: సాగర్ పబ్లికేషన్స్

11. బ్రాడ్వే : : మద్రాసు-1.

వెల: 75 న. పై

ఈ అపరాధ పరిశోధక నవలల్ని గురించి యింతవరకు జరిగిన పరిశోధనబట్టి చూస్తే, అచ్చుపనీ, ట్రేజర్లూ లాగానే డిటెక్టివ్ కథలుగూడా మొదట చైనాలో పుట్టినట్లు తేలుస్తోంది. కనీసం ఒక వెయ్యిసంవత్సరాలక్రితంనుంచీ డిటెక్టివ్ కథలు చైనాలో ప్రచారంలో వున్నాయన దానికి దాఖలాలున్నై. డిటెక్టివ్‌ల రచన ఎలా అభివృద్ధయ్యిందీ తెలుసుకోడానికిగూడా ఆ చరిత్ర ఉపయోగిస్తుంది.

మొదట్లో డిటెక్టివ్ అనే ప్రత్యేక తెగవున్నట్టు కన్పించదు. షుమారొక అనవైమైళ్ళ అధ్యవ్యాసంవున్న జిల్లా ప్రాంతానికి న్యాయాధికారిగావుండే అతనేయీ అపరాధపరిశోధనగూడా చేస్తుండేవాడు. చైనాలో ఆ పుస్తకాలలో అప్పటి నాయకుల పేర్లు గూడా అలాగే వుండేవి; దీ గూంగ్, బావ్‌గూంగ్, పెంగ్‌గూంగ్ అని. 'గూంగ్' అంటే చైనా భాషలో న్యాయాధిపతి అని అర్థం. ఈడిటెక్టివ్‌లు పుట్టింది చైనాలోనే అనడానికి యింకొక నిదర్శనం గూడా మనం చూడవచ్చు: ఉదాహరణకి జాక్స్‌లోమర్, ఎర్ల్ బి. డిగ్గర్స్‌వ్రాసిన డిటెక్టివ్ పుస్తకాల్లో డిటెక్టివ్‌లు చైనీయులు: డాక్టర్ ఫూమంచూ, ఛార్లీఛాన్.

ఐతే, ప్రాథమిక దశలో వున్న యీరచనల్లో, నేరస్థుడిపేరు ముందుగానే బయటపెట్టిం తర్వాత సాగేది రచన. అపరాధాన్ని కనుక్కునేందుకు మానవాతీత శక్తులూ, స్వప్నాలూ గూడా సహకరించేవి.

ఈ మధ్య 'దీ గూంగ్ ఏస్' అనే చైనా డిటెక్టివ్ పుస్తకం వొకటొచ్చింది ఇంగ్లీషులో. 'ఏస్' అంటే చైనాలో నేరానికి సంబంధించిన కేసని అర్థం. కాబట్టి దీనిని న్యాయాధిపతి పరిష్కరించిన నేరం అని అర్థం చెప్పుకోవచ్చును యీ పుస్తకం పేరుకి. ఈ 'దీ' అనేన్యాయాధిపతి 618నుండి 907 వరకూ వున్న తాంగ్ వంశ పురుషుడు. ఈ పుస్తకంలో మూడు డిటెక్టివ్ కథలున్నై. ఈ రచనల్లో యింకో విశేషం గూడా వుంది. ఎక్కువ భాగం చైనా నాటకాల్లోలాగానే, ఈ రచనల్లోనూ కొన్ని అంతర్నాటకాలుంటై. ఆ నాటకాలలోని నటుల ద్వారా ముందు కథకి కొలికి పూనైన విషయాన్ని గురించి, పాత్రలకి రిజిష్ట్రేషన్, సూచనలివ్వబడ్డాయి.

సరే, ఇక ఇంగ్లీషు సాహిత్యంలో డిటెక్టివ్‌ల స్థానాన్ని గురించి చెప్పనవసరమేలేదు. ఇంగ్లీషు వచ్చిన వాళ్ళలో షెర్లాక్‌హోమ్స్‌ని గురించి తెలియనివాళ్లే వుండరంటే అతిశయోక్తిలేదు. బ్ల్యాక్ స్టోర్లో పైప్ సంగతిగురించి తెలీనివాళ్ళకి గూడా హోమ్స్‌పైప్ సంగతి తెలుసు; చర్చిల్ చుట్టకున్నంత ప్రచారం వుంది ఆ పైప్‌కి. అగాథాక్రిస్టీ సృష్టించిన 'పాయిరాట్', స్టాన్లీగార్డనర్‌కని పెట్టిన 'పెర్రీమేసన్' ... ఆహోమ్స్ వారసత్వాన్ని యింకొంత ముందుకు తీసుకొచ్చిన డిటెక్టివ్‌లు.

డిటెక్టివ్ కథావస్తువూ, పరిశోధనా విధానమూ మారుతూవస్తున్న కొద్దీ ఆ సాహిత్యానికి పెట్టే పేర్లు గూడామారుతూవస్తున్నాయి. మొట్టమొదట వీటినే 'థ్రిల్లర్'లన్నారు. ఒక విధంగా యీ 'థ్రిల్లర్'కి ఇంగ్లీషులో భిక్షపెట్టి, విత్తునాటింది అలెగ్జాండర్ డ్యూమా అనే అనవచ్చును. ఆయన వ్రాసిన 'త్రీ మస్కెటియర్స్ (1844)' 'ది కౌంటెస్ ఆఫ్ మాంటీ క్రిస్టో(1845). ఆధారం యిందుకు. ఈ పుస్తకాలలో పాత్రపోషణ వుండదు; శైలికూడా ఏమంత చెప్పుకోతగ్గదికాదు. కథావస్తువుగూడా

చూచాడు...వీరయ్య నిశ్చలంగా నిలబడడం చూచి ఒక్కసారి అతని భుజం తడుతూ—

"మళ్ళీ త్రాగడానికే వెళుతున్నావా?"

వీరయ్య ముఖంలోని చిరునవ్వు చెప్పకుండానే తప్పుకు పోయింది. కనుచూపు మేరవరకు వీరయ్యని చూస్తూ చిదంబరం ఒక వేడి నిట్టూర్పు విడిచాడు ... సంధ్య చీకట్లు నలుమూలల కమ్ముకొస్తున్నాయి ... పొలాలనుంచి పశువులు తొందరగా యిళ్ళు చేరుతున్నాయి ... డ్యూటీకి వెళుతున్న వీరయ్య కొంత దూరంవరకు కనబడి ఆ చీకటిలో లీనమయిపోయాడు ... చిదంబరం భారంగా పాదాలు ముందుకువేసి యిల్లు చేరాడు ... ఆ రాత్రంతా ఆదే ఆలోచన ... ఎప్పుడు నిద్ర పట్టిందో కానీ తెల్లవారేసరికి ఒకపెద్ద అలజడి ...

"రావుసాహెబ్‌గారి యింటిలో పట్టిన సారాడబ్బాలు కాళీకట."

చిదంబరం పెద్ద బారలువేస్తూ స్టేషన్ చేరాడు ... అరుగుమీద పదిడబ్బాలు — దానికి నలుగురు పోలీసులు కాపలా? చిదంబరం డబ్బాలు వంక ఆశ్చర్యంగా చూస్తుంటే ఒక చిన్న సకిలింపు వినవచ్చింది ... ఎవరా అనుకొని చిదంబరం దృష్టి అటు మళ్ళించేడు ... నలుగురు పోలీసులతోబాటు వీరయ్యకూడా డబ్బాలకు పాహారాకాస్తున్నాడు ...

నిన్నటి పిల్చిలోంచి డిటెక్టివ్ పిల్చిలో గిరిగీసి కూస్ నామాంతరం 'థ్రిల్లర్' అన్నా అత్యంతరం వుండకూడదు!, నాయకుడు.

ఈ కేయాస్‌లో డిటెక్టివ్ అయ్యంగారు కవలలైన పుత్తడి బొమ్మలు కూడా వున్నాయని తొమ్మిదో పేజీలోనే రుజువయ్యింది కూడాను! చూడండి :

"దారిద్ర్యం భరించలేక ఒక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకున్నారు."

"ఎంతమంది?"

"ఐదుగురు"

"ఎట్లా దచ్చారు?"

"పిల్లల్ని బావిలోకతోసి తల్లిదండ్రులు పురేసుకున్నారు."

"వొండ్రుపుల్? ఇది ఆత్మహత్య కాదు. హత్యే! ఘోరాతిఘోర హత్య. దీనివెనక హంతకు లెవరో వున్నారు. (ఈ) డిటెక్టివ్ కేయాస్ ఆ హత్యా రహస్యం తెలుసుకుంటాడు.".....

శంకరంగారు ఈ కేయాస్‌ని 'డిటెక్టివ్‌గాపెట్టి పుస్తకం రాసేస్తా'నని చెప్పి, అన్నంతపనీ చేసేశారు.

డిటెక్టివ్ సాహిత్యంలో వున్న అద్భుత కల్పనల్నీ, అస్థంలేని వాతావరణాన్నీ, చరిత్రలేని పాత్రల్నీ, సహజం కాని సంఘటనల్నీ యింత మనోరంజకంగా, యీ పరిమాణంలో, ఈ పరిణామంతో ఇంత వరకే పుస్తకమూ ఎగతాళి చెయ్యలేదనడంలో అతిశయోక్తిలేదు.

కుటుంబరావుగారన్నట్టు, టి. వి. శంకరమ్ డిటెక్టివ్ సాహిత్యం నుంచి పుట్టాడనడం వాస్తవానికి దగ్గరే. ఇది వరకు, రచయితలు సాహిత్యాన్ని సృష్టిస్తారనే 'భ్రమ'లో వున్నవాళ్లు, సాహిత్యంలోంచి పుట్టుకొచ్చిన శంకరమ్‌గారి నొకసారి అభినందించడం సముచితం! పాడు డిటెక్టివ్ కథలుదలివి, రచయిత తరు తెలివి తేటల్ని అవమానించినా ఫర్వాలేదు తెల్సుకున్న పాఠకులు టి. వి. శంకరమ్‌గారి రచన చదివి, మళ్లీ వొకసారి తమ తెలివి తేటలకున్న పదునుని తనిఖీ చేసుకోవడం అవసరం. తమలోపాల్ని సరిదిద్దుకో దలచుకున్న డిటెక్టివ్ రచయితలికి గూడా యీ పుస్తకం బాగా వుపయోగపడుతుంది.

ఈ పుస్తకం ప్రచురణ "డిటెక్టివ్ సాహిత్య చరిత్రలో ఒక ఘట్టం"; సందేహంలేదు. శ్రీ టి. వి. శంకరమ్ అందరూ అదుంచ పలసిన ఘటం!

— ఎ. పి.

తాత్విక అధ్యయన గోష్ఠి

మేనెల 3, 4, 5 తేదీల్లో గొల్లప్రోలులో

గొల్లప్రోలు, ఏప్రిల్ 16

తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలులో శ్రీరామ బ్రహ్మానందావధూత స్వాములవారి మందిరంలో 1958 మేనెల 3,4,5 తేదీలలో తాత్విక పరిషత్తు ఆధ్వర్యమున తాత్విక అధ్యయన గోష్ఠి ఏర్పాటుచేస్తున్నారు.

శ్రీరామానుజుల తత్వము, శ్రీ అరవిందుని తత్వము, గతితార్కిక భౌతికవాదములపై వ్యాసపఠనము, చర్చలు జరుగుతాయి.

తాత్వికులు, సత్యాన్వేషకులు ఈ సదస్సులో పాల్గొని జయప్రదమొనరించాలని నిర్వాహకులు శ్రీ కొప్పుల వెంకట్రావు, శ్రీభావనాచార్యులుగార్లు వ్రాస్తున్నారు.



ద్రవపదార్థాలతోవిద్యుత్ తరంగాల ప్రసరణద్వారా కొండలను పిండి చేయవచ్చు

నిండుగా నీళ్ళున్న కొయ్యపీపాలోకి తుపాకి పేలుస్తామనుకోండి. పీపా బ్రద్దలయి పోతుంది. దానికి కారణం ఏమిటి? పీపా చాలాపెద్దది: తుపాకిగుండు చాలా చిన్నదికదా! అంతపెద్ద పీపాలో నుంచి చిన్న గుండు దూసినంత మాత్రాన ఎందుకు బ్రద్దలవాలి? అనేప్రశ్న సహజంగా వస్తుంది.

విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఈ ప్రశ్నకు సరైన సమాధానం యిదివరకే యిచ్చారు. తుపాకిగుండు చాలా తీవ్రమైన వడితో నీళ్ళలో నుంచి దూసుకు వెళ్ళడంవల్ల విపరీతమైన ఒత్తిడి వుత్పన్నమవుతుంది. ఆ ఒత్తిడికి లొట్టుకోలేక పీపా చెక్కలను బంధించివున్న కట్లు తెగిపోయి పీపా బ్రద్దలయిపోతుంది.

లెనిన్‌గ్రాడ్ పాలిటెక్నికల్ పరిశోధనాగారంలో రీ-యూటిక్ అనే శాస్త్రకారుడు ద్రవపదార్థాలలో నుంచి విద్యుచ్ఛక్తి తరంగాలను ప్రసరింపజేసి, తీవ్రమైన ఒత్తిడిని వుత్పన్నం చేయవచ్చునని నిరూపించారు. విద్యుత్ తరంగం ప్రవహించడం ఫలితంగా చుట్టూవుండే ద్రవంలో విపరీతమైన సంచలనం బయలుదేరుతుందనీ, దీనివల్ల బ్రహ్మాండమైన శక్తిని సృష్టించవచ్చుననికూడ యూటిక్ అనేక పరిశోధనల ద్వారా రుజువుచేశారు.

ఐతే తుపాకిగుండు నీళ్ళపీపాలో నుంచి దూసుకుపోవడంద్వారా వుత్పన్నమయ్యే శక్తికంటే విద్యుత్ తరంగాలను ద్రవపదార్థాలలోకి ప్రసరించడంద్వారా ఉత్పత్తి అయ్యేశక్తి అనేకవేలరెట్లువుంటుంది. దీనిని కొండలను బ్రద్దలు కొట్టడానికి వినియోగించవచ్చు. కొండను వివిధ మైళ్ల రాళ్ళగానూ, చివరకు ఇసుకగానూ కూడ పిండిచేయడానికి ఈశక్తిని వినియోగించవచ్చు.

ఈవిధంగా ద్రవపదార్థాలలోకి, విద్యుత్ తరంగాలను ప్రసరింపజేయడంద్వారా చదరపు అంగుళానికి అనేకవేలపౌండ్ల ఒత్తిడిని తయారుచేయవచ్చుననీ, ఈశక్తిని అనేక రకాల పనులు చేయించుకోడానికి వినియోగించవచ్చుననికూడ శాస్త్రకారులు నిరూపించారు.

నీటి అడుగున విద్యుత్తరంగాల ప్రభావం (నాల్గుస్థానాలలోను ఒకదానికంటె మరొకటి చిన్నచిన్న ఖండాలుగా రాళ్ళు పిండిఅయినవిధం చూడవచ్చును.)

కథానిక

పరివర్తన

శ్రీ లుంబూరుసూర్యం

"తప్పత్రాగి తందనాలాడుతున్న వీరయ్యని పట్టుకొన్నాడు" చిదంబరం ... అతని చొక్కా పట్టుకొని ఒక కుదుపు కుదిపేసరికి వీరయ్య గిరగిరా వాటున మంచంమీద తూలిపడ్డాడు. క్రిందపడి సతమతమవుతున్న 'సిత' కళ్ళు చెమ్మగిల్లి చిదంబరం వంక దీనంగా చూచింది ... చిదంబరం శరీరమంతా కంపించుకుపోయింది ... ఆ యిల్లాలి నొసటిమీద దెబ్బ ... బొటబొటమని కారే నెత్తురుచుక్కలు చూసేసరికి వీరయ్య పీక నులుముదామన్నకోపంవచ్చి ముందుకు వెళ్ళాడు. ఆఖరుకు ఆవిడప్రాణాన్నైనా నాయిస్తాను గాని తన భర్తని యేంచెయ్యవద్దని సీత చేతులు పట్టుకొంది ... చిదంబరం చంటిపిల్ల వాడులాగున మెత్తబడి దిక్కులు చూశాడు ...

మంచంమీదపడిన వీరయ్య మరో ప్రపంచంలోకి వెళ్ళినట్లయింది ... వెంటనే లెప్పరిల్లి చిదంబరంని చూచాడు. కాళ్ళనుండి కోపం తలవరకు ఎగబ్రాకింది. చిదంబరంని బాకీతో చావగొట్టాలనుకొన్నాడు. కానీ తొలుస్తున్నది అధ్యాన్నస్థితిలో నన్నది ఇష్టికి రాగానే ముఖం మెత్తబడి ప్రక్కకి తిరిగాడు ... అసలే నులకమంచం ... ఎంతో భారాన్ని మోసిమోసి అలసిపోయిన ఆదిశక్తి లాగున జారిగా దిగువకు వేలబడి మూల్గుతున్న భర్తను చూసి సీత శరీరమంతా చెమటలు క్రమ్మాయి-ఆపదలోవున్న వీరయ్యని ఆదుకోవాలనే ఆ సీత ఆ మెలో హెచ్చింది ... తొందరగా మంచం దగ్గరకువెళ్ళి ఉపచారాలు చేస్తోంది.

చిదంబరంకి సీతమీద చెప్పరానంత కోపం వచ్చింది. తప్పత్రాగి తందనాలాడే భర్తకి చాకిరి కుమ్మదండగ అనే యీర్ష్య అతనిలోఅంకురించి చివాలున ముందుకువెళ్ళి-

'అతడికి నాకిరీ ఒకటెందుకు? తీసుకువెళ్ళి స్టేషన్‌కి అప్పచెప్పు" అన్నాడు.

చిదంబరం మాటతో సీత గుడ్లప్పగించి అతనివంక దీనంగా చూచింది. ఏ స్త్రీయైనా అంత త్యాగానికి పూనుకుంటుందా? భర్త ఎంత త్రాగుబోతు అయినా పోలీసులకు అప్పగిస్తుందా? అగ్నిసాక్షిగా పెండ్లాడిన భర్తని ఆ ఎర్రటోపీల చేతులలో పెట్టగలదా? సీత హృదయం దహించుకుపోతోంది. మధ్యమధ్య ఆమె చూసే కోరచూపులకి చిదంబరం కొంత తట్టుకోగలిగినా - అయినా తన కంఠ-ఒక పెళ్ళామా? పిల్లలా? పిచ్చికా? అంటూ ఏవగింపుకుగానే ఆమె ముఖకవళికలు చిదంబరం హృదయానికి కొంచెం బాధ కలిగించినా, బయటకి తన ధర్మాన్ని తాను నిర్వర్తించాలనే పట్టుదల అతనిలో మరీ హెచ్చింది వెంటనే.

"ఆలోచించకమ్మా! యిటువంటి వాళ్ళకు అప్పుడిప్పావన్న కీర్తి ఏకే దక్కుతుంది."

"లేదు బాబూ! ఉద్యోగం పోతుంది" అంటూ ఆమె మనస్సులోని ఆరాటం అంతా బయటకు ఈబికేసరికి చిదంబరంకి చెప్పరాని చిక్కు వచ్చి పడింది — భర్త ఎంత త్రాగుబోతు కానీ... తుదకు దొంగ అయినా ప్రభుత్వానికి అప్పగించడానికి ప్రతి స్త్రీ హృదయం బాధపడుతుంది ... మీదుమిక్కిలి భర్త చేసే ఘనకార్యానికి "ఉద్యోగం పోతుంది" అంటూ స్త్రీ ముఖంలో విచార రేఖలు విస్పష్టంగా ప్రకాశిస్తాయి ... చిదంబరానికి చాలా అసహ్యం వేసింది ... యిలాంటి ఆచారాలే యింకా సమాజాన్ని అంటిపెట్టుకొని వుంటే ప్రపంచం ఏం బాగుపడుతుంది ... వెంటనే ఆమె ముఖంలోకి కొంచం తీవ్రంగా చూసి ...

"మాడమ్మా. ఈ ఆచారాలు యింక కట్టిపెట్టు ... అందులో ప్రభుత్వోద్యోగి నీభర్త త్రాగితందనాలాడుతే యిక ప్రజని ఎవరు అదుపులో పెట్టగలరు?"

అంటూ చిదంబరం యిచ్చే ఉపన్యాసం అనర్గళంగా అయిల్లంతా మారుమ్రోగింది ... అయినా యిటువంటి ఉపన్యాసాలు - ఉపదేశాలవల్ల ప్రయోజనం ఏమిటి? చిదంబరంకి ఈ ప్రశ్న ఒకొక్కసారి పీక్కుతుంటుంది ... అందుకు మనిషిలోన పరివర్తన ముఖ్యంగా కావాలంటాడు ... అంతేగాని మద్యపాన నిషేధం అంటూ ప్రభుత్వం శాసిస్తే మాత్రం పల్లెల్లోగా గ్లాసు త్రాగవలసిన వాడు ప్రయివేటుగా పీపాలు త్రాగుతున్నాడు ... వరకట్నాన్ని కూడా నిషేధించితే పీటలమీద పుచ్చుకోవలసిన అల్లుడు ఏమోటారు సైకిలు రూపానో మారాజుగా పుచ్చుకుంటాడు - భూదానం కూడా బాబయ్యలు చేస్తున్నారంటే సాగుకు పీలుకాని పోరంబోకులని ఏపోలీసులు మాత్రం సాగుచేయించగలరు? చిదంబరంకి శరీరమంతాముచ్చెమటలు క్రమ్మాయి...యిల్లంతా గిర్రుమని తిరుగుతున్నట్లనిపించింది — మంచం మీద వీరయ్య మరో ప్రపంచంలోకి చూస్తున్నాడు... భర్త పాదాలమీద పడుతూ ఒక వేడిబాష్పాన్ని దీర్ఘంగా విడిచింది సీత— అంతలో పిల్లిలో పెద్దగందరగోళం అవుతోంది- వచ్చేపోయే జనం వింతగా అక్కడ మూగారు....యింకేముంది?

"రావుసాహెబ్ రత్నాజీ" యింటిముందుపోలీసులు...లారీలు... వరుసగా డబ్బాలు తీస్తున్నారు... ఒకటి, రెండు అంటూ కూరంనుంచే చిదంబరం అడుగులువేస్తూ - పదిడబ్బాలు అంటూ గుడ్లు అప్పగించి రావుసాహెబ్ వంక చూశాడు... అతనికేం? నిండుప్రభుత్వం! ఏమాత్రం తొణకని అతని ముఖకవళికలు ఎప్పటిమాదిరిగానే ఉన్నాయి... మధ్యమధ్య చుట్టపీల్చుకి దవడలు కొంచెం ముడతలు పడుతున్నాయి... పోలీసులు ప్రశాంతంగా స్టేట్‌మెంటు తీసుకున్నారు... లారీలు వచ్చిన త్రోవనే భారాన్ని మోసుకొని బుర్రున వెళ్ళిపోయాయి. చిదంబరంకి శరీరమంతా ఒణికినట్టయింది... చప్పుడుకాకుండా పాదాలు ముందుకు వేస్తున్నాడు... వీరయ్య గుమ్మంలో ఫరించి బయటకు వచ్చాడు ..... అతని ముఖంలోకి చిదంబరం ఎంతకో మాడాలని చూచాడు...వీరయ్య నిశ్చలంగా నిలబడడం చూచి ఒక్కసారి అతని భుజం తడుతూ—

"మళ్ళీ త్రాగడానికే వెళుతున్నావా?"

వీరయ్య ముఖంలోని చిరునవ్వు చెప్పకుండానే తప్పుకు పోయింది. కనుచూపు మేరవరకు వీరయ్యని చూస్తూ చిదంబరం ఒక వేడి నిట్టూర్పు విడిచాడు ... సంధ్య చీకట్లు నలుమూలల కమ్ముకొస్తున్నాయి ... పొలాలనుంచి పశువులు తొందరగా యిళ్ళు చేరుతున్నాయి ... డ్యూటీకి వెళుతున్న వీరయ్య కొంత దూరంవరకు కనబడి ఆ చీకటిలో లీనమయిపోయాడు ... చిదంబరం భారంగా పాదాలు ముందుకువేసి యిల్లు చేరాడు ... ఆ రాత్రంతా ఆదే ఆలోచన ... ఎప్పుడు నిద్ర పట్టిందో కానీ తెల్లవారేసరికి ఒకపెద్ద అలజడి ...

"రావుసాహెబ్‌గారి యింటిలో పట్టిన సారాడబ్బాలు కాళీకట."

చిదంబరం పెద్ద బారలువేస్తూ స్టేషన్ చేరాడు ... అరుగుమీద